
2లో

## కాటమరాజు తిరుణాల భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన డిఎస్పీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 29 శనివారం సంపుటి : 29 సంచిక : 74

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల




అగ్ని న్యూస్, గిద్దలూరు(మార్చి 28): నంద్యాల ఇండస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ భాషా (పెద్ద బాషా) ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితిని గురించి సంబంధిత వైద్యుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. వారితో పాటు దప్పిలి రంగారెడ్డి, పలువురు నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### కాటంరాజు గంగాభవాని దేవతల చరిత్ర పుస్తక ఆవిష్కరించడం

# పూర్వ జన్మ సుకృతం

– మంత్రి కొలుసు పార్థసారథి



(అగ్ని ప్రతినిధి నూజివీడు) శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల చరిత్ర పుస్తకాలను శుక్ర వారం మంత్రి కొలుసు పార్థసారథి యాదవ్ ఆవిష్కరించారు. శ్రీ వేణుతుల కాటంరాజు గంగా భవాని దేవతల చరిత్రను కొంత భాగాన్ని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, కాటంరాజ స్వామి భక్తులు అడక తిరుపాల్ యాదవ్ సేకరించిన నేపథ్యంలో పుస్తకాన్ని అచ్చు వేయించి రాష్ట్ర మంత్రి,యాదవ ముద్దుబిడ్డ కొలుసు పార్థసారథి యాదవ్ చే నూజివీడు పట్టణంలో ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు తెలుగుదేశంపార్టీ నాయకులు తెలపంటి రాజశేఖర్ యాదవ్,కొలుసు శివ యాదవ్, దాసరి వెంకటస్వామి యాదవ్ లతో పాటు స్థాని వార్డు కౌన్సిలర్ అప్పాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నూజివీడులో మంత్రి అమృత హస్తాలతో జరిగినటువంటి పుస్తకావిష్కరణ కార్యక్రమం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో పశుసంపద కోసం యుద్ధం చేసి నటువంటి చరిత్ర కేవలం ఒకే ఒక్క కాటమరాజు కు దక్కుతుందని తెలియపరిచారు. నేడు కాటమ రాజు చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించడం తన పూర్వజన్మ సుకృతంగా గా తాను భావిస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటమరాజు దేవస్థాన కమిటీ బాధ్యులు పియల్పీ యాదవ్,గుమ్మ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏయంసీ చైర్మన్ గా

## మాలపాటి వెంకటరెడ్డి పేరు ఖరారు



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 28) : వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి (మొద్దు ) నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 47 ఏఎంసీలను భర్తీ చేయనున్నారు. మార్కాపురం నుంచి ఎయంసీ చైర్మన్ గా మాలపాటి పేరును, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ పెద్దలు కూడా పలు విధాలుగా సమాచారం సేకరించి, పార్టీ కి విధేయులైన వారికి పట్టం కట్టారు అని సమాచారం. కాగా ప్రభుత్వం కొలువు తీరిన గత కొన్ని రోజులుగా మాలపాటి పేరు, మార్కాపురం ఎయంసీ చైర్మన్ గా బలంగా వినిపిస్తోంది. 2లో

## మహా కుంభాభిషేక మహోత్సవానికి జనసేన నాయకులు కాశీనాద్ కు ఆహ్వానం



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి28) : గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర, కలశ శిలా ధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకమహోత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు విజయ రావు నరసింహారావు, బెల్లంకొండ గోపి, ఈర్ణపాటి రమణ, కంబం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కాటమరాజు తిరుణాల భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన డిఎస్పీ

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి28): శ్రీ వేణుతల కాటమరాజు తిరుణాల సందర్భంగా మార్కాపురం డిఎస్పి యు నాగరాజు శుక్రవారం పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామంలో వెలసిన కాటంరాజు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డి ఎస్ పి నాగరాజు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. అనంతరం కాటంరాజు గంగాభవాని లను దర్శించుకున్నారు. డి ఎస్ పి తో పాటు ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ పెద్దారవీడు సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏయంసీ చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి పేరు ఖరారు

**మొదటి పేజి తరువాయి**

ఈ నేపథ్యంలో ప్రభుత్వం సిద్ధం చేసిన జాబితాలో మార్కాపురం ఎయంసీ చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి పేరు వచ్చింది. ఈసందర్భంగాపలువురు పార్టీనాయకులు ,కార్యకర్తలు మాలపాటి వెంకటరెడ్డి ఉరఫ్ మొద్దు వెంకటరెడ్డి ని అభినందించారు.

## మందపాటి ప్రసాద్ ని...చిలుకూరి వెంకటరెడ్డి ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 28) : పట్టణం లోని 11 వ వార్డ్ ఎస్సి బిసి కాలనీ కి చెందిన మందపాటి ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది, అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు,ప్రసాద్ ని పరామర్శించారు. అలాగే ఇదే వార్డు కు చెందిన చిలుకూరి వెంకటరెడ్డి, ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురై విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న అన్నా రాంబాబు, వెంకటరెడ్డిని పరామర్శించారు. అన్నా వెంట 11 వ వార్డు వైకాపా ఇన్చార్జి ఉత్తమ్ కుమార్,మండల నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నంది అవార్డు అందుకున్న గుమ్మా పద్మజా యల్లేష్ యాదవ్



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (మార్చి28): మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ పి.శిరీష రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ ప్రతిభా పురస్కారాలు- 2025 లో భాగంగా ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన ధీరజ్ శ్రీకృష్ణ ఫౌండేషన్ పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఫౌండర్స్ గుమ్మా పద్మజయల్లేష్ యాదవ్ కు బంగారు నంది అవార్డు ని బహుకరించారు. సినీ నటులు బాబు మోహన్, యాక్టర్ సూర్యలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై వారికి ఈ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందజేసి ఘనంగా సన్మానించారు.

## అక్రమ ఆన్లైన్ తొలగించి న్యాయం చేయండి




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 28): మా భూమిని అక్రమ ఆన్లైన్ చేసుకున్న చిట్టెం రెడ్డి సంతోష్ రెడ్డి పై విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అక్రమ ఆన్లైన్ తొలగించి మా భూమిని మాపై ఆన్లైన్ చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రవీంద్ర రెడ్డికి చిన్న దోర్నాల కు చెందిన తంగిరాల యేసు తండ్రి చిన్న ఆవులయ్య వినతిపత్రం సమర్పించారు.గత 30 సంవత్సరాల క్రితం గుండారెడ్డి లక్ష్మయ్య వద్ద స్వాధీన అగ్రిమెంటు ద్వారా చిన దోర్నాల గ్రామ ఇలాకాలో గల 527 సర్వేనెంబర్ లో 1:90 ఎకరా 90 సెంట్లు విస్తీర్ణం గల భూమిని కొనుగోలు చేయడం జరిగిందని అప్పటినుండి 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఆన్లైన్ నమోదు కొరకు ఎమ్మార్వో కు అర్జీ చేసుకొనగా ఆన్లైన్ చిట్టెం రెడ్డి సంతోష్ రెడ్డి పేరుపై నమోదు చేసి ఉన్నట్లు తెలుసుకొని ఎమ్మార్వో కి పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటికీ పట్టించుకోకపోవడంతో శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేము కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూమిని అక్రమ ఆన్లైన్ చేసుకున్న చిట్టెం రెడ్డి సంతోష్ రెడ్డి పై విచారణ చేసి చట్టపకారం చర్యలు తీసుకొని, మా భూమిని మాకు ఆన్లైన్ చేసి, పాస్ పుస్తకాలు మంజూరు చేయవలసిందిగా తంగిరాల ఏసు ఏ.ఓ.రవీంద్ర రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయం రూ.6,33,102 లు



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి28): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మార్కాపురం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బి.నాగమల్లేశ్వర రాజు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ లెక్కింపులో రెండు నెలల 25 రోజులకు గాను రూ. 6,33,102 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి మహిళా భక్త బృందం మహిళలు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులను ఇబ్బంది పెట్టకుండా వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలి

### - విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి28):ప్రభుత్వం ఇటీవల చేపట్టిన వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను సాదరంగా స్వాగతి స్తున్నామని వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుమ్మా రాజయ్య శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మా రాజయ్య మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పారదర్శంగా నిర్వహించి అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. వైద్యశాఖ అధికారులతో పాటు గ్రామీణాభివృద్ధి అధికారులు నడవలేని వికలాంగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి తనిఖీ నిర్వహించాలని కోరారు. రెండు కాళ్లు చచ్చుబడిన వారిని వైద్యశాలకు రమ్మనడం తగదన్నారు. శారీరక దివ్యాంగులు భగ భగ మండే ఎండల్లోతారు రోడ్లమీద దోగాడుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పూర్తిగా నడవలేని శారీరక వికలాంగులకు, అంధులకు వారి ఇళ్ళవద్ద లేదా గ్రామ సచివాలయాలలోనే పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించాలని కోరారు. లేని పక్షంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని రాజయ్య హెచ్చరించారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలి




### - సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి28):పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా రాష్ట్రం అప్పుల పాలయింది అని చంద్రబాబు నాయుడు తప్పుదోవ మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 4 వేల కోట్లు కేటాయిస్తేనే పూర్తి అవుతుందన్నారు. ఈ బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించి, రాబోయే బడ్జెట్లో మరో 2వేల కోట్లు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మీరు ఇచ్చిన హామీ నేరవేర్చాలని అన్నారు. నిన్న బడ్జెట్లో 309 కోట్లు వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించి ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని అత్యంత దారుణంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు ఇవ్వని చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి పోలవరం నుంచి బనకచర్ల పేరుతోటి 84 వేల కోట్లతో గోదావరి, కృష్ణ, పెన్నా అనుసంధానం చేస్తానని చెప్పటం సిగ్గు చేటు అన్నారు. ప్రజల ఆకాంక్షలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి తప్పా ప్రజలనుభ్రమలో ఉంచవద్దని అన్నారు. 2024, 2047 కు మధ్య లో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 45 లక్షల ఆదాయం వచ్చేటట్లు చేస్తానని చెప్పటం సిగ్గు చేటు అన్నారు.ఈనాడు ఏం చేస్తారో చెప్పకుండా 2047 నాటికి ఎవరు ఉంటారో ఎవరు పోతారో తెలియని పరిస్థితుల్లో ఈనాడు ఏం చేస్తారో ప్రజలకు చెప్పకుండా ప్రజలను భ్రమల్లో మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కావాలన్నా, పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఈరోజు వెలుగొండ ప్రాజెక్టు ఏకైక శరణం అని ఆయన అన్నారు. మీరిచ్చిన బడ్జెట్ను పునః సమీక్షించి 2 వేల కోట్లు కేటాయించి 2026 నాటికి పూర్తి చేసి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వమని ఆయన విజ్ఞప్తి చేశారు. మీరు ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇచ్చి మీరు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ఆయన కోరారు. సాగు భూమిలేని పేద రైతులు, దళితులు, అట్టడుగు వర్గాలకు సంబంధించిన వారు అనేకమంది ఉన్నారు. వారు సాగు చేసుకోవడానికి భూములు ఇవ్వండి. పేదలకు భూములు పంచాలి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు.ఇచ్చిన హామీలలో భాగంగా మార్కాపురంను జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్,
త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, పి. తిరుమలయ్య, వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్కే నూర్జహాన్, పి భూలక్ష్మీ, పి నాగేశ్వరరావు, వై తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు
.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాలయ్య



అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి28):గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బైలడుగు బాలయ్య నియమితులయ్యారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నామినేట్ పదవులను భర్తీ చేస్తూ జాబితాను విడుదల చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బాలయ్యను సీఎం చంద్రబాబు మార్కెట్ యార్డు చైర్మన్ గా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్న బాలయ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకాశవాణిలో ఉగాది రోజు కవి సమ్మేళనం



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 28): ఈ నెల 30 వ తేదీన మార్కాపురం ఆకాశవాణి కేంద్రంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని కవి సమ్మేళనాన్ని ప్రసారం చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వహణ అధికారి పి ప్రశాంత్ కిరణ్ తెలిపారు. ఉదయం 7:15 నిమిషాలకు కవి సమ్మేళనం ప్రసారం అవుతుందని ఇందులో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ కవులైన డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి, దేవులపల్లి విశ్వనాథం, డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, తేళ్ల అరుణ, డాక్టర్ నూనె అంకమరావు, దిట్టకవి శ్రీనివాసాచార్యులు,పావులూరి మల్లికార్జున రావు, ఎం వెంకట సుబ్బారావులు పాల్గొని ఉగాది పండుగ విశిష్టతను తెలిపారని అన్నారు. శ్రోతలు,ప్రజలు ఈ కార్యక్రమాన్ని 101.5 మెగా హెడ్జ్ పై వినవచ్చునని తెలిపారు. కవి సమ్మేళనానికి డాక్టర్ కప్పగంతుల మధుసూదన శాస్త్రి అనుసంధాన కర్తగా వ్యవహరించారని తెలిపారు.

## ట్రూఅప్,సర్ చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి




అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి28): పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ శుక్రవారం మార్కాపురం పట్టణంలోని ఎలక్ట్రికల్ డి ఈ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ ట్రూ అప్, సర్ చార్జీ వంటి సద్దుబాటు చార్జీలంటూ ప్రజలపై భారాలు మోపడాన్ని ఆయన ఖండించారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఎటువంటి చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని ఆయన అన్నారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల బాదుడు కార్యక్రమాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదాని గ్రూప్ తో చేసుకున్న సెకీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వ్యవసాయ పంపుసెట్లకు ఇండ్లకు, స్మార్ట్ మీటర్లను బిగించడం ఎవరి ప్రయోజనం కోసమని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో వాడుకున్న విద్యుత్ కు నేడు బిల్లులు వేసే విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదాని తో సెకీ ఒప్పందాలు అమలు చేయడం అంటే విద్యుత్ రంగ బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవడమేనని వెంటనే ఏపీ ప్రభుత్వం సెకి ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ బాబు నేడు అధికారంలో వచ్చిన వెంటనే అవే స్మార్ట్ మీటర్లను సమర్ధించడాన్ని ఆయన వ్యతిరేకించారు. కార్పొరేట్ కంపెనీలకు దాసోహమై ప్రజలపై భారాలకు టిడిపి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన అన్నారు. ప్రజలపై భారంగా మోపిన విద్యుత్ ఛార్జీలను ఇచ్చిన మాట ప్రకారం రద్దుచేసి అన్ని రకాల సర్దుబాటు చార్జీలను ప్రభుత్వం భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, పి రుబెన్,కాశయ్య, నన్నేసా, జవాజి రాజు , ఏనుగుల సురేష్, చెన్నకేశవులు, షేక్ నబి రామయ్య, మండల నాయకులు జె నాగరాజు, తిరుపతయ్య రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## హ్యాండ్ రైటింగ్ లో ప్రతిభ కనబరిచిన ఎస్ బి ఎన్ ఆర్ ఏం పాఠశాల విద్యార్థులు

అగ్ని న్యూస్,కొమరోలు(మార్చి 28): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ఎస్ బి ఎన్ ఆర్ ఏం పాఠశాలకు చెందిన విద్యార్థి, విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు.రాష్ట్ర స్థాయిలో 7 వ తరగతి చదువుతున్న కె.భార్గవ శ్రీ మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. షేక్. యాస్మిన్,బి. వర్షిణి,ఏ. సాత్విక, షేక్. ముస్కాన్, కే.మానసలు ప్రతిభ కనబరిచి స్పార్క్ బహుమతులను కైవసం చేసుకున్నారు.మరో 12 మంది విద్యార్థిని, విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నారు.వీరందరికీ ఎస్ బి ఎన్ ఆర్ ఏం పాఠశాల ప్రిన్సిపాల్ ఏరువ రేవతి, హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లేశ్వర్ రెడ్డిలు సీల్డ్ లను అందజేసి అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మహిళల భద్రతను మెరుగు పరిచేందుకే శక్తి యాప్




## – కిట్స్ కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 28):మహిళా భద్రతను మెరుగు పరిచేందుకు కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్) ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.కృష్ణరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం సబ్-ఇన్స్పెక్టర్ డా. ఎం. రాజ మోహన్ రావు, పెద్దారవీడు సబ్-ఇన్స్పెక్టర్ పి. అనిల్ కుమార్ లు హాజరై విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. డా. ఎం. రాజా మోహన్ రావు మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఎటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ, కొద్ది క్షణాల్లోనే సహాయాన్ని అందుకునే విధంగా ఈ యాప్ ను ఎలా ఉపయోగించుకోవాలో, దాని ప్రధాన లక్ష్యాలు ఏమిటో, ఏ రకంగా మహిళలకు రక్షణ కల్పిస్తుందో స్పష్టంగా తెలియజేశారు.అలాగే పి. అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు తమ భద్రతకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ విభాగం ఎల్లప్పుడూ సహాయ పడేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. శక్తి యాప్ ద్వారా అత్యవసర సహాయం అందించేందుకు పోలీస్ విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు.డా. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రతపై కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ కార్యక్రమం విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా,మహిళా భద్రత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల పరంగా ఆవశ్యకంగా ఉంటుందని అన్నారు.ముఖ్య అతిథులకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ టీమ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.వీ అనిల్ కుమార్,ఏఓ బి.ప్రభాకర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిర్వహించిన మెడికల్ ఫెయిర్ కి హాజరైన డాక్టర్ ఏలూరి



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 28): భారత వైద్య పరికరాల రంగం అభివృద్ధి ఎజెండాగా ఢిల్లీలో జరిగిన మెడికల్ ఫెయిర్ కార్యక్రమానికి ఎస్ ఆర్ సి ల్యాబోరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు రావడం జరిగిందని రామచంద్రాండ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ముఖ్యంగా మెడికల్ డివైజెస్, సరికొత్త ఆవిష్కరణల గురించి ప్రధానంగా చర్చ జరిగిందని, వైద్య రంగంలో పురోగతి రోగనిర్ధారణ ఖచ్చితత్వాన్ని పెంచడమే కాకుండా చికిత్సా విధానాలు సులభతరం చేయడానికి అవసరమైన పరికరాలను మరింత అభివృద్ధి చేసే విధానాల గురించి చర్చించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ డివైజెస్ వైస్ ప్రెసిడెంట్ సంకినేని వేణుగోపాల్ రావు,ఎస్ ఆర్ సి ల్యాబోరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి28): కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాన్ని నిర్దేశించుకునేందుకు వచ్చే ఆగస్టులో ఒంగోలులో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ సీపీఐ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం పొదిలి మండల కార్యదర్శి కేవీ రత్నం అధ్యక్షతన శుక్రవారం స్థానిక పూలసుబ్బయ్య శాంతి భవనంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో సీపీఐ రాష్ట్ర మహాసభలు మొట్టమొదటి సారిగా జరుపుతున్నామని ఈ సభలకు ప్రత్యేక చారిత్రాత్మక నేపథ్యం ఉన్నదని ఆయన అన్నారు. సీపీఐ శతజయంతి వేడుకల సందర్భంగా మన జిల్లాలో మహాసభలను జరుపుకోవడం ఆనంద దాయకంగా ఉందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పార్టీ ప్రతినిధులతో పాటు బహిరంగసభకు లక్షలాది మంది ప్రజలు తరలిరానున్నారని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం, అనంతరం దేశాభివృద్ధిలో సీపీఐ పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పట్ల నాటి, నేటి పాలకవర్గాలన్నీ తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రాంతానికి కృష్ణా జలాలే శరణ్యమని అనేక దశాబ్దాలుగా సీపీఐ పోరాటాల ఫలితంగానే వెలుగొండ ప్రాజెక్టులో ఈ మాత్రమైనా కదలిక వచ్చిందని ఆయన అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం తక్షణం 2 వేల కోట్ల నిధులను కేటాయించాలని, అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తాము అధికారంలోకి వస్తే పేదలందరికీ నివాస స్థలాలు పంపిణీ చేస్తామని చెప్పిన ఎన్డీఏ ప్రభుత్వం ఆచరణలో ఎక్కడా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ నివాసాల్లోకి చేరేందుకు ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారో అర్థం కావడం లేదని, ఇప్పటికైనా వారికి కేటాయించిన ఇళ్లల్లోకి చేరేవిధంగా చర్యలుతీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాటాలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ ఒంగోలులో జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాశిం, పట్టణ సీపీఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, పార్టీ నాయకులు కొండయ్య, దుప్పట్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



# కే ఎస్ ఎస్ ద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి






## – కేడర్ కు దిశా నిర్దేశం చేసిన మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 28): మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పెద్దారవీడు మండల పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికార సారధులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారధి కృషి చేస్తారన్నారు. ఎరిక్షన్ బాబు సారధ్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎరిక్షన్ బాబు ఎల్లప్పుడూ కార్యకర్తకు అందుబాటులో ఉంటారని,కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటారని నాయకులు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే ఎరిక్షన్ బాబు లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది సంబరాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 28): గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం మండలఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు, చిన్నారులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు, చిన్నారులకుసంఘ సభ్యులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గిద్దలూరు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సూరే నాగేశ్వరరావు, సూరే రామచంద్రుడు, బాదం గోపాల్, బాదం వెంకటేశ్వర్లు, గర్రె సుబ్బారావు,శివపురం ఆంజనేయులు,శివపురం కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గోన్న ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్, కంభం (మార్చి 28): రంజాన్ పవిత్ర మాసం సందర్భంగాబెస్తవారిపేట పట్టణంలోని ఇస్లాం పేటలో షేక్ రషీద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా బెస్తవారిపేట పట్టణంలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఉపవాసం ముగించిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డించి వారితో పాటు ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, బెస్తవారిపేట పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



అగ్ని న్యూస్,దొనకొండ(మార్చి 28): మండలం లోని రామాపురం గ్రామంలో మూడు రోజుల క్రితం కొటికలపూడి రమణయ్య పంతులు (వీరేపల్లె అయ్యగారు) గుండె పోటుతో అకాల మరణం చెందారు. గతంలో పెద్దకొడుకు, ఇప్పుడు తండ్రి మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర నైరాశ్యంలో ఉంది. విషయం తెలుసుకున్న దర్శి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు శుక్రవారం ఈ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబ యజమానురాలు పార్వతికి ఇరవై ఒక్క వేల ఐదు వందల రూపాయల నగదును ఆర్ధిక సహాయంగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాదు,కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అద్యక్షులు దనిరెడ్డి వెంకటరెడ్డి,ట్రెజరర్ గొర్రెపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)